# డిస్కవరీ

మప్పిడి ప్రభాకర శాస్త్రి

అతను-

అందంగా, పొడుగ్గా, ఎర్రగా వున్నాడు పదిహేడేళ్ల ఎత్తూ నూనూగు మీసాలంత ఎరుపూ. యవ్వనంగానూ అందంగానూ వున్నాడు.

అతను వంకీల జుట్టును మెడవరకూ పెంచుకుని, మంచి స్టయిల్లో వరింత ఆధునికమైన ఊహల్లో వున్నాడు.

వస్తున్న యవ్వనాన్ని వొళ్లంతా కప్పుకుని, కళ్లల్లో కలల్ని నింపుకుని జీవితాన్ని అతి సుందరంగా అద్దం ఫ్రేము లో యిముడ్చుకున్నాడు.

అతని కలలన్నీ యవ్వనానికి సంబంధించినవే- నిరంతరం అందమైన అమ్మాయిలు ఆ కలల్లో నాట్యం చేస్తుంటారు; మైమరచి కౌగిలిని కూడా యిస్తుంటారు.

అందుకని అతనికి ప్రతి మిట్ట మధ్యాహ్నం అందమైన వెన్నెల్లా, హాయిగానూ, ప్రతి నడిరేయీ ఒక మండు వేసవి గాడ్పులా అలసటగానూ గడుస్తుంది.

అతను ఆ రోజు ఏదో పని మీద బయల్దేరాడు. అప్పుడు నడి నెత్తిన సూర్యుడు మండి పడుతున్నాడు. అదీ మిట్ట మధ్యాహ్నమే - కాని అతనికి అందమైన వెన్నెలది.

అతను సైకి లెక్కాడు.

సైకిలు మీద అతను ఎక్కు పెట్టిన విల్లులా వున్నాడు. అతని గురించి అతనికెప్పుడూ ఊహ కందలేదు. పదిహేడేళ్ల వయసులో యవ్వనంలో అతని గురించి అతనికి ఊహాకందవలసిన అవసరం ఏ మాత్రమూ లేదు.

అందుకే అతని అరిచేతిలో కొండంత బలాన్ని యిముడ్చుకున్నాడు. 'తను' అన్న శబ్దం సర్వస్వం అనుకున్నాడు. 'తను' అన్న శబ్దం ఎదురులేనిది అనుకున్నాడు.

అతను రోడ్డుమీద సైకిలు మీద వున్నాడు.

రోడ్డుమీద పుష్పిస్తున్న కుసుమాలు కోమలంగా వున్నాయి.

సైకిలు సరాసరా పోతోంది.

అతను దూరాన్ని ఎన్నడూ ఆలోచించడు, మీట నొక్కితే లైటు వెలిగినట్లో, బెల్ మోగినట్లో - ఊహ జనిస్తే చాలు, అనుకున చోట వాలి పోవాలి -

అతను నడి రోడ్డున మిట్ట మధ్యాహ్నం సైకిలు మీద లాగి వదలిన బాణంలా వున్నాడు. ఎదురొచ్చే బస్సుల్నీ, కారుల్నీ, సైకిళ్లనీ ఎలుకల్నీ, పులుల్నీ, ప్రభుత్వ భవనాల్నీ ఎద్దుల్నీ పెద్దల్నీ.... అందరినీ, అన్నిటినీ తప్పించుకుంటూ ముందుకు దూసుకు పోతున్నాడు.

మంచి నేర్పరి -

అక్కడ ఆ వెడల్పాటి రోడ్డుకి టర్నింగొచ్చింది. అక్కడ వాహనాలు కాస్త జాగ్రత్తగా నడవాలి - నడపాలి.

చిత్రమేమిటంటే -

ఆ టర్నింగ్ దగ్గరే చుట్టూ పాతేసిన సంభాల మీద పెద్దపెద్ద సినిమా వాల్ పోష్టర్లున్నాయి. అందులో అప్పుడే దిగుమతైన ఓ విదేశీ వాల్ పోష్టరు అతన్ని అతి ఆదరంగా ఆహ్వానించింది.

అప్పుడు అతనివొళ్లంతా కళ్లయ్యాయి. ఆ కళ్లన్నీ ఒక్కసారిగా మిరుమిట్లు గొల్పాయి - అప్పుడే వొళ్ళు కూడా "చార్జి" అయ్యింది.

అతను అందం గూర్చి ఎన్నెన్నో కలలు గన్నాడు. ఆ అందాన్ని యింత వరకు ఊహించుకోవడమేగాని కళ్లతో ఎప్పుడూ స్పృశించలేదు. ఇప్పుడా అందాన్ని కళ్లతో పాటు కోర్కెల్తో కూడా స్పృశిస్తున్నాడు.

ఇప్పుడా అందం గూర్చి అందమైన పులకింత -

అవి దర్శన మిన్వలేదు గాని సృష్టిలో రహస్యాలన్నీ అందంగానే వుంటాయి మరి -

అతని కళ్లిప్పుడు ఆ వాల్ పోష్టరులోని అందం యొక్క అంగాంగాన్నీ తడమి వాటేసుకుని ముద్దులు పెట్టుకుంటున్నాయి.

ఫలితం ?

ఏక్సిడెంట్ -

ఆటో కాస్త దెబ్బతిని కొట్టబడి అటు పక్కగా ఆగిపోయింది. రోడ్డు మధ్య సైకిలు ముందు చక్రం ఎనిమిదంకె వేసి టువ్వగా కూలింది. సైడు కెనాల్ కి అవతల ఎర్రని గుడ్డల్లో తడిసి తానున్నాడు.

ప్రభుత్వం వారి జనరల్ ఆస్పత్రిలో నాలుగు రోజుల తర్వాత అతనికి మళ్ళీ స్పృహ వచ్చింది.

నాల్గు రోజుల తర్వాత అతను అందంగా లోకాన్ని చూశాడు. అందమైన లోకాన్ని ఆశ్చర్యంగా చూశాడు. తెల్లని వస్త్రాల్లోంచి కోమలమైన హస్తాలు అతనికిప్పుడు పరిచర్యలు చేస్తున్నాయి. ఏ స్పర్శ కోసం యింత కాలం అతను అనుక్షణం తహతహలాడి పోయాడో ఆ స్పర్శ యిప్పుడతనికి అనుకోకుండానే చేరువయింది. కోరకుండానే స్పృశిస్తోంది. ఉపశమనం కలిగిస్తోంది.

ఇంతకూ వాళ్లంతా ఎవ్వరు?

యూనిఫారంలోని నర్సులా-?

కాదేమో!

అబ్బే - కాదు? మల్లె పూవులు - తెల్లని మల్లెపూలు.

అతి సుందరంగా నవనవలాడుతూ కోమలంగా వున్న మరుమల్లెలు - విరజాజులు, విరజాజులు-



అతను!!! ....?

తనమీద తనకు పూర్తి విశ్వాస… వాడు.

ఓ రాత్రి ఝామున అందరూ ని…లో మునిగి నప్పుడు ఆ తెల్లని వస్త్రా…ని కోమలమైన ఓ శరీరం అతనికి అ… వగా వచ్చింది.

అతను ఆమె కోసం రోజూ … గానే వుంటున్నాడు.

ఆమె అతని పెదవుల్ని మృదువు… తాకి వాటి మధ్య థర్మామీటరుంచింది. …ని జీవనాడిని తాకి వాటి మధ్య తన …ని వ్రేళ్లలో బంధించుకుంది.

అతను 'టెంపరేచరు' కాబోలు … కున్నాడు.

అతను కాసేపు అచేతనుడయ్యా…

అతను ఆ కాసేపూ అవాక్కయ్యా…,

ఆ కారణంగానే కాబోలు అతని పాపు

అక్కడ ఫినాయిలు కంపు ఏమాత్రమూ కొట్టడం లేదు, సన్నజాజులు, విరజాజులు, బొండు మల్లెల మధ్య వాసనలు వున్న మేరంతా వెదజల్లుతున్నాయి.

అక్కడ ఆక్రందనలు వినిపించడం లేదు. హృదయాల్లో వీణ తంత్రులు మంద్ర స్థాయిలో మీటుతున్నాయి. ఆ మృదువైన స్పర్శ గాయమైన కోర్కెలకు ఉపశమనం కలిగిస్తూంది.

అయినా తానునుభవించాల్సింది యింకా మిగిలిపోయే వుంది. అందమైన ఆ రాత్రి కోసం తన ప్రైవేట్ వార్డులో ఆ నాలుగ్గోడల మధ్య ఎదురుచూస్తూనే చాలా రాత్రులు గడిపాడు.






రుగా గోడమీద వేళాడుతున్న ఓ ద్ద
టోమీద తప్పని సరై నిలిచి పోయింది.
ని జుట్టూ అంత కన్నా ఎక్కువ ప ద
పడ్డ ముఖం అతనిది — ఎవరతను

వృద్ధుడా నీ వయస్సెంత అని ఓ
ణ పురుషుణ్ని ఓ మహాకవి ప్రశ్నించి
అతని కళ్ళు ఆ ఫోటోని
ద్ధుణ్ని ప్రశ్నించాయి?

అప్పుడా ఫ్రేములోని వృద్ధుడు చిన్నగా
నవ్వు నవ్వి ఊరుకున్నట్టనిపించాడు

అతను తత్తర పడ్డాడు.

ఆ చిరునవ్వు తనకు బాగా పరిచయున్నదే —

ఆ చిరునవ్వులో పదిహేడేళ్ల యవ్వనం ఇంకా ఉట్టి పడుతూనే వుంది.

అరే! ఆ చిరునవ్వు తనదే.... ఆ ఫోటోలో వ్యక్తికి ఎలా వచ్చింది!!

ఆమె టెంపరేచర్ చూసింది.

ఆమె కూడా మనిషే—ఆడది.

ఆమెకూ కోర్కెలుంటాయి,

తెల్లని మల్లెపూలు మత్తయిన వాసన లిస్తాయి.

అతను కలల్తో, కోర్కెలతో వేదనతో, వ్యసనంతో గడిపిన ఎన్నో గడియలిక పరిసమాప్తి కాబోతున్నాయి.

అతనింతవరకూ దర్శించనిది దర్శించబోతున్నాడు.

అతనింతవరకూ ఛేదించనిది ఛేదించబోతున్నాడు,

అతనింతవరకూ అనుభవించనిది అనుభవించబోతున్నాడు.

అలాటి మధుర క్షణాలలో అకారణంగా అతనికి ఆ తెల్లని గోడమీది ఫ్రేములో బంధించబడిన ఆ వృద్ధుని చిత్రపటం గుర్తొచ్చింది.

"అతను ఎవరు?"— నోటి వెంబడి వచ్చేసింది — అకారణంగానే — కాని ఇదాసమయం? రహస్యాన్ని దర్శించే గొప్ప తరుణంలో ఆ ఫోటోమీదికి దృష్టి పోవడ మేమిటి?

అతను ఎవరు?.... అన్నదానికి ఆమె ఉలిక్కిపడి దిక్కులు చూసింది కాని ఎవరుంటారు కనుక....

ఆమె తన కనుపాపల్లోకి లాక్కుని, 'ఎవరూ లేరు—నీవూ నేనూ తప్పించి—'అంది,

తుమ్మెద రెక్కల చాటునా, నూనూగు మీసాలమాటునా అమల్లె మొగ్గ ఎర్రబారింది.

గోడమీది ఫ్రేములో ఆ వృద్ధుడు అలానే అదే మందహాసంతో చూస్తున్నాడు.

ఎవరతను?

లూయీ పాశ్చరా?—

డార్విన్నా?—

ఆల్బర్ట్ ఐన్‌స్టీనా?—

ఆ వృద్ధుని ముఖంలో మళ్ళీ అదే చిరునవ్వు. ఆ చిరునవ్వులో నూనూగు మీసాల వెనుక పదిహేడేళ్ళ యవ్వనం ఎప్పట్లా తొంగి చూస్తోంది.

అతను ఈసారి మరీ తత్తర పడ్డాడు.

ఆ ఫోటో తనదే —

ఆ ఫోటోలోంచి తను ఆమె కేసి తృప్తిగా చూస్తున్నాడు.

ఆమె ముగ్ధమోహనంగా వివస్త్రయై శయనించింది. రహస్యాన్ని ఛేదించిన ప్రకృతిలా —

ఆమెను వివస్త్రను చేసింది తనే —

క్రొత్త సృష్టికి బీజాన్ని నాటింది తనే—

అతను ఏక్సిడెంటును తట్టుకోడు.

(కొందరి మేధస్సు పదిహేడేళ్ల తొలి యవ్వనపు బిగిలాంటిది. వాళ్ల నిరంతర ఆలోచనలూ, తృష్ణా "టు అన్ ఫోల్డ్ ది సీక్రట్స్ ఆఫ్ ది నేచర్—" వాళ్ల నిరంతరం కలలుగనే ఆ తేజస్సు కోసం మార్గంలో ఒక చోట దెబ్బతిన్నా మరో చోట ప్రతిఫలించడం జరుగుతుంది.)

— ౦ —